
# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 26 - అక్టోబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 80 | పేజీలు 08 | వెల : 6/-



## మంత్రి సురేఖపై కోర్టు సీరియస్

### కోర్టు ఆదేశాలను కొండా సురేఖ పాటించాలి : బిఆర్ఎస్ లీగల్ సెల్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కొండా సురేఖ త నపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువు నష్టం కేసులో మంత్రి కొండా సురేఖపై కోర్టు సీరియస్ అయ్యింది. మం త్రి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉ న్నాయంటూ మండిపడింది. ఓ బాధ్యత గల మ హిళ మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని పేర్కొంది. కెటిఆర్‌పై కొం డా సురేఖ వ్యాఖ్యలను హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు సీరియస్‌గా పరిగణించింది. భవిష్యత్‌లో ఇంకెప్పుడూ కెటిఆర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చే యవద్దని కొండాను సురేఖను ఆదేశించింది. అ త్యంత జుగుప్సాకరంగా ఉన్న ఆ వ్యాఖ్యలను మీ డియా, సోషల్ మీడియా, వెబ్‌సైట్లు, అన్ని సో షల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. యూట్యూబ్, ఫేస్ బుక్, గూగుల్ సంస్థలకు కూడా ఈ వ్యాఖ్యలు ఉన్న వీడియోలను తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. కొండా సురేఖ వ్యాఖ్యలను ప్రసారం చేసిన, కథనాలు ప్రచురించిన మీడియా సంస్థలకు కూడా కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ కామెంట్లకు సంబంధించిన అన్ని కథనాలను సోషల్ మీడియా నుంచి తొలగించాలని ఆయా సంస్థలను కోరింది. కొండా సురేఖ వ్యాఖ్యలు సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని, ఆమె వ్యాఖ్యలకు సంబంధించిన అన్ని కథనాలు, వీడియోలు పబ్లిక్ డొమైన్‌లో ఉ ండవద్దని కోర్టు తెలిపింది. పరువు నష్టం కేసుకు సంబంధించిన

మిగతా 7లో..

## మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



7లో..

## భావోద్వేగ రాజకీయాలు తప్ప..
## పదేళ్లు ప్రధానిగా మోదీ చేసిందేంటి?



- ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో రేవంత్
- దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీ కావాలి
- హైదరాబాద్‌లో గాంధీ ఐడియాలజీ సెంటర్ ఏర్పాటు
- పటేల్ విగ్రహంలా బాపూఘాట్‌లో గాంధీ విగ్రహం
- దక్షిణాది రాష్ట్రాలపై ఎన్డీయే సర్కార్ వివక్ష


టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రధాని మోడీ దేశ ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి విమర్శించారు. పార్టీలను చీల్చడం, భావోద్వేగాలతో రాజకీయాలు చేయడం తప్ప ఆయన హయాంలో దేశంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. భారతదేశంలో ఉత్తర, దక్షిణ భారతదేశాలు అనే విభజన తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారంనాడిక్కడ జరిగిన ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రసంగించారు. కాంగ్రెస్ హయాంలో అనేక ప్రాజెక్టులు నిర్మాణమయ్యాయని వివరించారు. దేశంలో కాంగ్రెస్, యూపీఏ హయాంలో అనేక విప్లమాత్మక మార్పులు వచ్చాయని తెలిపారు.

మిగతా 7లో..

## మూసీలో ఉండడానికి నేను రెడీ

- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి
- ఆరు గ్యారంటీల అమలును డైవర్ట్ చేసేందుకే హైడ్రా, మూసీ డ్రామా
- లంకె బిందెలు మూసీలో ఉన్నాయా.? : ఏలేటి మహేశ్వర్ రెడ్డి





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మూసీ సుందరీకరణకు సంబంధించి సిఎం రేవంత్ రెడ్డి విసిరి న సవాల్‌కు తాము సి ద్ధంగా ఉ న్నట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తు న్న వారు మూడు నెలల పాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటే ఆ ప్రాజెక్టును విరమించుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ సవాల్ చేశారని, అందుకు తాము సిద్దమేనని, అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటించేందుకు సిద్దమేనా అని సవాల్ విసిరారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదల ఇళ్ల కూల్చివేతలకు వ్యతిరేకంగా ధర్నా చౌక్ ఇందిరాపార్క్ వద్ద శుక్రవారం జరిగిన బిజెపి మహా ధర్నాలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. మూసీ ప్రక్షాళన, ఆధునీకరణకు తాము వ్యతిరేకం కాదని, అయితే పేదల ఇళ్లను నిర్ధాక్షణ్యంగా కూల్చివేయడానికి తాము అంగీకరించమన్నారు. పేదలకు బిజెపి ఎల్లవేళలా అండగా ఉ ంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తి కావస్తోందని, నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికి రేవంత్ సర్కార్ ఇంతవరకు శంకుస్థాపన చేయలేదని, భూమి పూజ చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇవ్వకపోగా ఎన్నో ఏళ్లగా నివశిస్తున్న నిరుపేదల ఇండ్లను కూలుస్తోందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలను గారడీలుగా మార్చి మసి పూసి మారేడుకాయ చేశారని ఆరోపించారు. ప్రజలను సోనియా, రాహుల్, రేవంత్ మభ్యపెట్టారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళు కూడా ప్రజల ఇండ్లకు మార్కింగ్ వేసి ప్రజలను భయపెట్టారని తెలిపారు. కేసీఆర్ దారిలోనే ఇప్పుడు రేవంత్ వెళ్తున్నారని ఆరోపించారు. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ సుందరీకరణ చేసుకోవాలన్నారు. మూసీ బాధితు కోసం అవసరమైతే చంచల్ గూడ జైలుకు అయినా, చర్లపల్లి జైలుకు అయినా వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రేవంత్ రెడ్డి పోలీసులతో వస్తారా..? ఎలా వస్తారో కానీ మూసీ బస్తీల్లోకి రావాలి, ఆయనను ప్రజలు ఏమీ అనకుండా తాము రక్షణగా ఉంటామని కిషన్‌రెడ్డి తెలిపారు. డ్రైయినేజీ విధానం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

### ఆరు గ్యారంటీల అమలును డైవర్ట్ చేసేందుకే హైడ్రా, మూసీ డ్రామా

ఆరు గ్యారెంటీల అమలును డైవర్ట్ చేసేందుకే హైడ్రా, మూసీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. కాంగ్రెస్ ఒక డ్రామా కంపెనీ అని ఆరోపించిన ఆయన ఆ పార్టీలో ఎవరికీ వారే సీఎంలంటూ సెటైర్ వేశారు. సబర్మతి ఖర్చు రూ.7 వేల కోట్లు అని, నమామి గంగ ఖర్చు రూ.40 వేల కోట్లు అయితే మూసీకి లక్షన్నర కోట్లా అని ప్రశ్నించారు. ఒక్క కిలోమీటర్‌కు రూ.2 వేల కోట్లా అని ఆయన సిఎం రేవంత్‌ను నిలదీశారు. మూసీ ప్రాజెక్టు కన్నా ఖరీదైన ప్రాజెక్టు మరెక్కడా లేదేమోనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైతీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణపై ఆయనకే స్పష్టత లేదని అన్నారు. మొన్నటి వరకు హైడ్రా పేరుతో చేపట్టిన ఆపరేషన్ ఆ బాధితుల్లో జెసిబి, బుల్డోజర్లు అనే భయం కనిపించాయని, ఇప్పుడు మూసీ బాధితులను చూస్తుంటే వారిలో బీజేపీ ఉందనే భరోసా కనిపిస్తోందని అన్నారు. కాంగ్రెస్ విధానాలపై ప్రజలకు అండగా ఉండి బరాబర్ కొట్లాడుతామని బండి సంజయ్ స్పష్టం చేశారు. మూసీ ఒకప్పుడు మంచినీళ్లు అందించిందని, ఇప్పుడు విషం కక్కుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను పాదయాత్ర చేసినప్పుడు కళ్లారా చూశానని, మూసీ సర్వ నాశనం కావడానికి కారణం కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. పరిశ్రమలకు అడ్డగోలుగా అనుమతి ఇచ్చింది గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఇటీవల రేవంత్ లండన్ వెళ్లి ఒక నది చూశారు, అది చూసే మూసీప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు అవుతుందని అన్నారు. నిన్న సియోల్‌కు నేతలను పంపారు, వాళ్ళు ఇప్పుడు ఎంత చెప్తారో చూడాలని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రేవంత్ మొన్న మూసీ సుందరీకరణ అని

మిగతా 7లో..

## ఒకే పోలీస్ విధానం కావాలి

- బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యల ఆందోళన
- సచివాలయం ముట్టడికి యత్నం
- పిల్లలతో వందలాది మంది రాక అరెస్టులు, తరలింపు
- సెలవుల రద్దు ఆదేశాలు తాత్కాలికంగా నిలిపివేత




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ నడిబొడ్డున గతంలో ఎన్నడూ చూడని దృశ్యం ఆవిష్కృతమైంది. అందుకు మహిళలు నాయకత్వం వహించడం ఇందులోని ప్రత్యేకత. అందునా యూనిఫారం ఉద్యోగుల కుటుంబాలకు చెందిన వారు కావడం మరో విశేషం. ఒకే పోలీస్ విధానం కావాలంటూ బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు రాష్ట్ర సచివాలయ ముట్టడికి పూనుకున్నారు. వందలాదిగా వచ్చిన కానిస్టేబుళ్ల భార్యలు, వారి పిల్లలు 'వియ్ వాంట్ జస్టిస్' అంటూ గళం విప్పారు. డిమాండ్లతో కూడిన నినాదాలు చేశారు. ఫ్లెక్సీలు, బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని సచివాలయానికి చేరుకుంటుండగా పోలీసులు నిలువరించారు. పదుల సంఖ్యలో కానిస్టేబుళ్ల భార్యలను, పిల్లలను అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిని నాంపల్లి, సైఫాబాద్ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఆ తర్వాత ఇందిరాపార్క్ దగ్గరలోని ఎన్టీఆర్ స్టేడియం దగ్గర సాయంత్రం నాలుగు గంటల వరకు వారు ఆందోళన చేపట్టారు.

మిగతా 7లో..

## కుల గణనతో దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ

### బీసీ, ఎస్సీ, ఎస్టీల కలను నెరవేరుస్తున్నాం
### ఏఐసీసీ ప్రధాన కార్యదర్శితో భట్టి
### కేసీ వేణుగోపాల్‌కు కుల గణన సర్వే ఫార్మాట్ అందజేత



న్యూఢిల్లీ : తెలంగాణలో కుల గణన చేపట్టి దేశానికే రోల్ మోడల్‌గా నిలవబోతున్నామని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల కలను నెరవేర్చబోతున్నామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెడుతున్నామని చెప్పారు. శుక్రవారం ఢిల్లీలోని కేసీ వేణుగోపాల్ నివాసానికి వెళ్లిన భట్టి ఆయనతో సమావేశమయ్యారు. కుల గణన సర్వే ఫార్మాట్ అందజేశారు. గంటకు పైగా జరిగిన చర్చలో రాష్ట్రంలో కుల గణన, ప్రణాళిక, విధివిధానాలు తదితర అంశాలపై చర్చించారు. జారండ్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇంఛార్జిగా భట్టి విక్రమార్కను అధిష్ఠానం నియమించిన నేపథ్యంలో కేసీ వేణుగోపాల్, భట్టి మధ్య జారండ్ ఎన్నికలపైనా చర్చ జరిగింది. పీసీసీ అధ్యక్షుడిగా మహేష్‌గౌడ్ బాధ్యతల తర్వాత రాష్ట్రంలో పరిస్థితులు, పీసీసీ, డీసీసీ కమిటీలు, హైడ్రాపై చర్చ జరిగినట్టు సన్నిహిత వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ అంశంపైనా ఇరువురు చర్చించినట్టు సమాచారం. అనంతరం ఏఐసీసీ కోశాధికారి అజయ్ మాకెన్‌తోనూ భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. ఆయనతోనూ రాష్ట్రంలో కుల గణన, జార౦ండ్ ఎన్నికల అంశాలపైనే చర్చించినట్టు తెలిసింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
26-10-2024



## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రక్తదానం చేయడం సామాజిక బాధ్యత అని ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మనం చేసే రక్తదానం అత్యవసర సమయాల్లో ఇతరులకు ప్రాణదానం అవుతుందన్నారు. ప్రతీ ఒక్కరు సామాజిక సేవలో భాగంగా రక్తదానం చేయాలన్నారు. శిబిరంలో పోలీస్ సిబ్బంది,యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటనారాయణ, ఎస్సైలు వంశీకృష్ణారెడ్డి,మచ్చేందర్ రెడ్డి,సాయన్న, ప్రముఖ వ్యాపారవేత్తలు ప్రదీప్ గుప్తా,తమ్ము సేట్,గోపాల్ డాలియ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలురా మండలానికి చెందిన దత్తాత్రి మొబైల్ ఫోన్ పోయింది. ఫోన్ విషయమై బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాధు చేశారు. కేసునమోదు చేసి సిఈఐఆర్ పోర్టల్ ద్వారా దర్యాప్తు చేశారు. దర్యాప్తు లో ఫోన్ లభించడంతో శుక్రవారం రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి ఫోన్ ను బాధితుడు దత్తాత్రికి అప్పగించారు. ఫోన్ పోగొట్టుకున్న వారు పోలీస్ స్టేషన్ లో సకాలంలో ఫిర్యాదు చేయాలని ఎస్సై మచ్చెందర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మణ్ ఉన్నారు.

## భూసారము,వాతావరణ కాలుష్యాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





దీపావళి పండగ సందర్భంగా టపాకాయలు కాల్చడం వల్ల వాతావరణం కలుషితమై అనేక అనర్థాలకు దారితీస్తుందనే దృష్టితో గత దీపావళికి సుప్రీంకోర్టు పండగ రోజు రెండు గంటలు మాత్రమే టపాకాయలను కాల్చాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే రైతులు తమ పంట పొలాల్లో యంత్రాల ద్వారా కోసిన పంటల యొక్క వ్యర్థాలను, మిగుళ్లను (కొయ్యలను) కాల్చివేస్తూ వాతావరణ కాలుష్యానికి పాల్పడడమే కాకుండా భూసారాన్ని సైతం నశింప చేస్తున్నారు.వరిధాన్యం కోతల అనంతరం మిగిలిపోయిన కోయ్యలను తగులబెట్టడంతో పంటలకు మేలు చేసే సూక్ష్మ క్రిములు,వానపాములు నశించి పోతున్నాయి. ప్రస్తుతం పంట కోతలు 75 శాతం పూర్తవడంతో వ్యవసాయ భూముల్లో రైతులు ఈ విధమైన చర్యలు చేపట్టడంతో ఎంత మేర నష్టపోతున్నమో వాతావరణ కాలుష్యం మనపై ఎంత మేరకు ప్రభావం చూపుతుందో గుర్తించలేకపోతున్నాం.వీటిపై ప్రభుత్వాలు, న్యాయస్థానాలు ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తోందని వాతావరణ ప్రేమికులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే పంట పొలాల్లో మిగిలిపోయిన వరి కొయ్యలను,వ్యర్థాలను పంట పొలాల్లోనే నిక్షిప్తమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్ లో గల జాతీయ సేంద్రియ వ్యవసాయ క్షేత్రం నిపుణులు పేర్కొంటున్నారు. వ్యర్థాలు పంటపొలాల్లో నిక్షిప్తమైయ్యేందుకు రైతులు "వేస్ట్ డీకంపోజర్" ను వాడి భూసారాన్ని అలాగే వాతావరణ కాలుష్యాన్ని కాపాడాలని వారు సూచిస్తున్నారు.

# రతన్ టాటాకు ఘన నివాళి...

### సంస్మరణ సభలో అన్నదాన కార్యక్రమం

### ఏఐఏ జిల్లా ఇంచార్జ్ హాబీబ్ మియా ఆధ్వర్యంలో సంస్మరణ సభ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




మహనీయుడు స్వర్గీయ రతన్ టాటా ఘన నివాళి అర్పించారు. సంస్మరణ సభకు విచ్చేసిన పెద్దలకు అతిథులకు, పాత్రికేయ మిత్రులకు, ముఖ్యంగా దీన్ని ఇంతటి విజయవంతం చేసిన నిజామాబాద్ పట్టణ ప్రజలకు టాటా ఏఐఏ నిజామాబాద్ బ్రాంచ్ ఇంచార్జ్ హబీబ్ మియా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రతన్ టాటా గురించి, ఆయన చేసిన సేవలను గురించి, ఆయన సాధించిన విజయాలను గురించి ఎంత చెప్పినా ఎన్ని చెప్పినా తక్కువే అని, ఆయన విధానం ఆయన దాతృత్వం వ్యాపార రంగంలో ఆయన చేసిన ఎనలేని కృషి సేవా రంగంలో ఆయన చూపిన దార్శనికత ఆయనలో ఉన్న మానవతా కోణం ఇవన్నీ ఈ భారత సమాజంలో చిరస్మరణీయున్ని చేస్తాయన్నారు. మన దేశాన్ని వ్యాపార రంగంలో ప్రపంచ దేశాల సరసన నిలిపిన మహనీయుడు, దేశం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు తన వంతు సహాయాన్ని అందిస్తూ ఒక పెద్దన్నగా ముందుండి నడిపాడనీ, ఎన్నో రాష్ట్రాల్లో, ఎన్నో మారుముల ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన కల్పిస్తూ మంచినీటి ప్రాజెక్టులు, స్కుల్లు హాస్పిటల్స్ ఏర్పాటు చేసిన ఘనత టాటా దే అని అభివర్ణించారు. దేశ రక్షణ వ్యవస్థకు అవసరమైన అధునాతన పరికరాలు సమకూర్చి రక్షణ రంగానికి ఆయన చేసిన సాయం అద్భుతం, అమోఘం అన్నారు. ఈరోజు దేశ వ్యాపార రంగంలో ఎన్నో గొప్ప గొప్ప మేటి సంస్థలను స్థాపించి వాటన్నింటినీ టాటా అనే ఒక గొడుగు కింద తీసుకువచ్చి కొన్ని కోట్ల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధిని సృష్టించి వారి కుటుంబాల్లో ఒక వెలుగులు నింపిన మార్గదర్శకుడు మన రతన్ టాటా అని కొనియాడారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో ప్రకృతి విలయాలు సంభవించిన కరోనా లాంటి భయంకరమైన వ్యాధులు దేశాన్ని కుదిపేసినా నేనున్నానంటూ స్వచ్ఛందంగా ఒక ట్రస్ట్ స్థాపించి నేడు దాని ద్వారా మొత్తం టాటా సంపాదనల నుంచి 66% ఈ దేశ పౌరుల అభ్యున్నతికి సంక్షేమానికి వెచ్చించామని చెప్పిన ఒక గొప్ప మానవతా శిఖరం మన రతన్ టాటా అని బుక్ చేశారు. ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా, ఆర్డర్ ఆఫ్ ఇటలీ రిపబ్లిక్, గ్రాండ్ ఆఫీసర్ ఆఫ్ బ్రిటిష్ ఎంపైర్ వంటి అనేక విదేశీ గౌరవ పురస్కారాలను స్వీకరించి, అజాతశత్రువుగా ప్రపంచంలో ఆదర్శప్రాయుడిగా నిలిచిన రతన్ టాటా ఒక దిక్సూచి అయ్యారన్నారు. మన దేశం ఇచ్చిన పద్మభూషణ్, పద్మ విభూషణ్ వంటి మహోన్నత పురస్కారాలకు వన్నెతెచ్చిన మహనీయుడు, భారతరత్న బిరుదుకు అర్హుడు మన రతన్ టాటా అని ఆయన చూపిన ఈ మార్గంలో ఆయన చేసే సేవా కార్యక్రమాల్లో మేము సైతం ఒక రవ్వంతైన ఉండాలన్న ఆలోచనతో మేము నిజామాబాద్ రతన్ టాటా ట్రస్ట్ ను స్థాపించి ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్దామని తీర్మానించారు. ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టాం ఇది ఆరంభం మాత్రమే, ఇకముందు మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన స్ఫూర్తితో, ఆయన బాటలో నడుస్తూ నెరవేరుస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా జై రతన్ టాటా జై భారత్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హబీబ్ మియా, ప్రసాద్ రెడ్డి, సాయిరాం, పవిత్ర, శారద, సిరిపురం రవీందర్, భవాని తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేలా నాణ్యమైన బోధన అందించాలి





### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### ఆరు బయట ఎందుకు వంటలు చేస్తున్నారు..?

### వంటగదిని ఎందుకు వినియోగించుకోవడం లేదు..?

### నిర్వాహకులను ప్రశ్నించిన కలెక్టర్

### భోజనం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

### రుద్రూర్ పీ.హెచ్.సీ, జెడ్పి హైస్కూల్ ను సందర్శించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జెడ్పి హైస్కూల్ లో చేపట్టిన పనులను పరిశీలించి, ఆయా తరగతుల విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన, డిజిటల్ తరగతుల నిర్వహణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాలలో వేర్వేరుగా జరుగుతున్న బోధనా తీరును పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేలా నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు సులభంగా ఆకళింపు చేసుకునే విధంగా, వారికి అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ 9 తరగతి గదిని సందర్శించి, విద్యార్థినులకు పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. ఆయా సబ్జెక్టుల వారీగా వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ, అలాంటి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఉపాధ్యాయినులకు సూచించారు. పాఠశాలలో ఆరుబయట మధ్యాహ్న భోజనానికి అన్నం వండుతుండడాన్ని గమనించిన కలెక్టర్ వంట గది ఎందుకు వినియోగించుకోవడం లేదని నిర్వాహకులను ప్రశ్నించారు. విద్యార్థినులకు అందించే భోజనం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేలా అనునిత్యం పర్యవేక్షణ జరపాలని పాఠశాల హెచ్.ఎంను ఆదేశించారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు ఉన్నారు.

## ఏ.టీ.సీలలో అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి



కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఊతమందించే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీ) ను విద్యార్థినీ విద్యార్థులు, యువతీ, యువకులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా నూతన కోర్సులలో ప్రవేశాల ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్ కుమార్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఆయా జిల్లాలలో నెలకొల్పిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల భవన నిర్మాణాలు, నూతన కోర్సులలో అడ్మిషన్లకు సంబంధించిన ప్రగతిపై శుక్రవారం ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఏటీసీ భవనాల నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. వీటి నిర్మాణాలు పూర్తయ్యేంత వరకు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రాలలో (ఐ.టీ.ఐ)లలో ఏటీసీ కోర్సులను కొనసాగించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే ఐ.టీ.ఐలలో విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని, ఏటీసీ కేంద్రాలకు కేటాయించిన అధునాతన యంత్రసామాగ్రిని అభ్యర్థులకు శిక్షణ అందించేందుకు వినియోగించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ మాట్లాడుతూ, నిజామాబాద్, బోధన్, కమ్మర్పల్లి ఏటీసీ కేంద్రాల నిర్మాణ పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయని, ప్రవేశాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ అడ్మిషన్లలో పురోగతి సాధించామని తెలిపారు.



నిర్దేశిత కోర్సులలో శిక్షణ కోసం అన్ని ఏర్పాట్లు చేయాలి.. కలెక్టర్

వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఏటీసీ కేంద్రాలలో ప్రవేశాల ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్దేశిత కోర్సులలో శిక్షణ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. తొలి విడతగా జిల్లాలోని నిజామాబాద్, బోధన్, కమ్మర్పల్లిలో ఏటీసీ కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ ( ఒక సంవత్సరం కాల వ్యవధి) కోర్సు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నిషియన్స్ ( ఒక సంవత్సరం), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ ( ఒక సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్-మెకానికల్ (రెండు సంవత్సరాలు), అడ్వాన్స్ సీ.ఎన్.సీ మషీనింగ్ టెక్నీషియన్ (రెండు సంవత్సరాలు), మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్ (రెండు సంవత్సరాలు) కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ కోర్సులను పూర్తి చేసుకున్న వారికి వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, ప్రభుత్వరంగ సంస్థల్లోనూ ఉద్యోగాలు పొందేందుకు ఈ అధునాతన కోర్సుల శిక్షణ దోహదపడుతుందని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సులలో చేరేందుకు అర్హులని తెలిపారు. ప్రవేశాల కోసం ఆసక్తి గల అభ్యర్థులు నిజామాబాద్ ప్రభుత్వ బాలుర(పాత) ఐ.టీ.ఐ, బోధన్ ప్రభుత్వ ఐ.టీ.ఐ, కమ్మర్పల్లి ప్రభుత్వ ఐ.టీ.ఐలో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఐ.టి.ఐ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
26-10-2024
3

# మున్సిపల్ కార్మికులకు దీపావళి కానుకగా నూతన వస్త్రాలు





## ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దీపావళి పండుగను పురస్కరించుకొని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న కార్మికులకు నూతన వస్త్రాలను బహూకరించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సైతం తమ వంతు సహాయ సహకారాలను అందిస్తూ ఇలాంటి పేద ప్రజల సహాయార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కంటేశ్వర్ లోని మీసేవ ప్రాంగణంలో గల వాటర్ సప్లై ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఇన్నర్ వీల్ క్లబ్ 315 డిస్టిక్ చైర్మన్ ప్రేమలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండుగ సందర్భంగా నిర్వహించే శుభకార్యాలలో పేద ప్రజలను సైతం గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రతలో భాగంగా మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న కర్తవ్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. మనం పారవేసే వ్యర్థాలను శుభ్రపరచడంలో వీరి బాధ్యత ఎంత ఉ ఒదన్నారు. సమాజ శ్రేయస్సు తోపాటు సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి తెల్లవారుజామునే మున్సిపల్ కార్మికులు చేస్తున్న విధి నిర్వహణను అభివర్ణించారు. అంతేకాకుండా వారి సేవలను కొనియాడారు. అనంతరం మహిళా పురుషులకు వేరువేరుగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. మున్సిపల్ కార్మికుల పట్ల ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు కృతజ్ఞతగా మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో పూల మొక్కలను ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులకు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు రూపా మిట్టల్, కవిత అగర్వాల్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్షురాలు రాచకొండ వైష్ణవి, మాజీ అధ్యక్షులు కాపర్తి అనిత, మూడ శిరీష, వైశాలి సుబేదార్, రావులపల్లి జయ, సప్న అర్రెజ, స్వరూప రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళకు సహాయం అందించిన ట్రాఫిక్ కానిస్టేబుల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



స్కూటీ వాహనం నడుపుతున్న ఓ మహిళ తన వాహనం ఏదో సాంకేతిక కారణాలవల్ల ఆగిపోయింది. ఉదయాన్నే అందరూ ఆయా పనులకు వెళ్లేందుకు హడావిడి పడుతుంటారు. అయితే ఎల్లమ్మ గుట్ట వైపు నుంచి ధర్నా చౌక్ వైపునకు ఓ మహిళ స్కూటీపై వెళ్తుండగా కోర్టు చౌరస్తాలోని సిగ్నల్ వద్ద మధ్యలో తన వాహనం ఆగిపోయింది. అయితే ఆ మహిళ వాహనానికి ఇతర లగేజ్ తో కూడుకొని ఉండగా ఆమెకు వాహనాన్ని తోసెందుకు కూడా అనుకూలించక ఇబ్బందులు పడింది. దీంతో అక్కడ విధి నిర్వహణలో ఉన్న మహిళ ట్రాఫిక్ కానిస్టేబుల్ వెంటనే వచ్చి ఆమె వాహనాన్ని సిగ్నల్ వద్ద నుంచి సురక్షిత ప్రాంతాన్ని వరకు తోసి సహకారం అందించింది. విధి నిర్వహణలో ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారికి సహాయాన్ని చేస్తున్న ఆ మహిళ ట్రాఫిక్ కానిస్టేబుల్ ను పలువురు అభినందించారు.

# నెలన్నర రోజుల్లో ఎన్ని డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి




## సీజనల్ వ్యాధుల పరిస్థితి ఎలా ఉంది

## పీహెచ్సీ ని సందర్శించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

## స్థానికంగా అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలనీ సూచన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రుద్రూర్ పీ.హెచ్.సీని సందర్శించిన కలెక్టర్ అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడిచిన నెలన్నర రోజుల నుంచి ఎన్ని డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి, సీజనల్ వ్యాధుల పరిస్థితి ఎలా ఉందని ఆరా తీశారు. పీ.హెచ్.సీ పరిధిలో గత సెప్టెంబర్ నెలలో 7 డెంగ్యూ కేసులు నమోదవగా, ప్రస్తుత అక్టోబర్ మాసంలో ఇప్పటివరకు కేవలం రెండు పాజిటివ్ కేసులు మాత్రమే నమోదయ్యాయని, సీజనల్ వ్యాధుల తీవ్రత కూడా తగ్గుముఖం పట్టిందని వైద్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయినప్పటికీ అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను తనిఖీ చేసిన కలెక్టర్, స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు ఉన్నారు

# నుడా చైర్మన్ ను సన్మానించిన గురుద్వారా కమిటీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నుడా చైర్మన్ గా నియమితులై బాధ్యతలు స్వీకరించిన కేశ వేణును నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాజులపేట్ గురుద్వారా సాహెబ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురుద్వారా సాహెబ్ గాజుల్పేట్ జనరల్ సెక్రటరీ సర్దార్ నరేందర్ సింగ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నూడ చైర్మన్ కేశవ్ వేణును నిజామాబాద్ గాజులపేట్ గురుద్వారా సాహెబ్ ప్రెసిడెంట్ సర్దార్ రాజేందర్ సింగ్, చైర్మన్ సర్దార్ కుల్దీప్ సింగ్ పిశోరియ, వైస్ ప్రెసిడెంట్ సర్దార్ స్వర్ణ సింగ్, జనరల్ సెక్రెటరీ సర్దార్ దిల్ రాజ్ సింగ్, సర్దార్ దీప్ సింగ్, సర్దార్ మిథున్ సింగ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకేతో సన్మానించారు. నుడా చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన వేణు భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని వాహేగురు నీ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాతోటి సహచర తొమ్మిదో డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ పత్తి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



## నిరుపేదలకు వరం కల్యాణ లక్ష్మి షాది ముబారక్

## విప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

,డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ శుక్రవారం నాడు మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో రోడ్ల పరిస్థితులను పరిశీలించారు. బస్టాండ్ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి గురించి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మాకుల తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు,బ్యాగులు, దుప్పట్లు, పంపిణీ చేశారు.



## చిన్న గూడూరు లో..

రాష్ట్రంలో ఉన్న నిరు పేదలకు వరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ అని డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ అన్నారు.చిన్న గూడూరు మండల కేంద్రానికి చెందిన 8 కుటుంబాలకు మంజురైన తొమ్మిది లక్షల ఇరువై వేల రూపాయల (9,20,000) చెక్కులను వారికి అందజేసినట్టు తెలిపారు.అనంతరం జయ్యారం గ్రామంలో నూతన ఆర్టీసీ బస్సును జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి,డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గునిగంటి కమలాకర్, మండల అధ్యక్షులు మారబోయినవెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు సుధగాని నగేష్, బత్తెం రమేష్ ఆవుల శ్రీను పిల్లి వీరన్నజీవన్,నిరంజన్,అధాం,దాసరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ బాడ్మింటన్ పోటీలకు ఉమేష్, నితీష్




## అభినందించిన తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ యాదగిరి రావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిరాజ్ కాలేజీ లో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో భాగంగా గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పి. ఉమేష్, కే. నితీష్ అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. దీంతో ఈనెల 26 నుంచి 28 వరకు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో గల ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించనున్న సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ లో తెలంగాణ యూనివర్సిటీ తరపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి తెలిపారు. ఈ సందర్భంగా గిరిరాజు ప్రభుత్వా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి సైతం క్రీడాకారులను అభినందించారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను సన్మానించిన మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమితులైన అంతిరెడ్డి రాజిరెడ్డిని నిజామాబాద్ నగర మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో సుధీర్ఘంగా పనిచేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, టీపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో అంత రెడ్డి రాజిరెడ్డికి ఇంతటి ఉన్నత పదవిని అందించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. తనకు ఇచ్చిన చైర్మన్ బాధ్యతల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టే సంక్షేమ పథకాల పట్ల సమాజానికి విలువైన సేవలను అందిస్తూ మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలితతో కలిసి నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డిని శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల శ్రీశైలం, అంత రెడ్డి దేవేందర్ రెడ్డి, నరేందర్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపల్లెవాడ గ్రామం టు కొత్త వెంకటేశ్వర స్వామి జంగిల్ క్లియరెన్స్ నిర్మణ పనులు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

రేపల్లెవాడ గ్రామం నుండి తుమ్మలమ్మ చెరువు దగ్గర ఉన్న కొత్త వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణం కొరకు పంచాయతీరాజ్ శాఖ నుండి కోటి రూపాయలు నిధులు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు .రోడ్డు నిర్మాణం కొరకు నిధులు కేటాయించిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్కకి, నిధులు విడుదలకు సహకరించిన నందిని భట్టి విక్రమార్క మల్లు కి కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు , పంచాయతీరాజ్ శాఖ డీఈ శ్రీనివాసరావు , ఏఈ రాంబాబు , బొర్రా ప్రసాద్ , దేవదాయ కమిటీ సూపర్వైజర్ తోటకూరి వెంకటేశ్వర్లు , వంకాయలపాటి గోపాల్ రావు , శేషగిరి గారు, తన్నీరు శ్రీనివాస్ రావు , కంచుమర్తి పుల్లయ్య , దండా శ్రీనివాసరావు , కొమ్మినేని వెంకటేశ్వర్లు , వంకాయలపాటి సత్యనారాయణ , మద్దినేని వెంకటేశ్వర్లు ,నెల్లూరి రమేష్ , తేలి కుంట శ్రీనివాస రావు , మునుకుంట్ల లాల్ బహదూర్ , పోటు ప్రసాద్ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
26-10-2024


# ఇంటర్నేషనల్ ఊషు ఛాంపియన్షిప్ లో జిల్లా క్రీడాకారులకు మెడల్స్





### ఆకాంక్షకు బ్రాంజ్, సిల్వర్

### ఫరియా, దీక్షిత్ లకు బ్రాంజ్ మెడల్స్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఓపెన్ ఇంటర్నేషనల్ ఊషు ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు క్రీడాకారులు మెడల్స్ సాధించారు. ఇటీవల జార్జియాలోని బాటుమి లో జరిగిన ఇంటర్నేషనల్ ఊషూ ఛాంపియన్షిప్ లో జిల్లాకు చెందిన మల్లారం ఆకాంక్ష, ఫరియా ఖానం, తాడూరి సాయి దీక్షిత్ భారత వూషూ బృందం తరపున ప్రాతినిధ్యం వహించారు. ఇందులో బాలికల విభాగంలో మల్లారం ఆకాంక్ష క్వైన్ షూ లో సిల్వర్ మెడల్, జైన్ షూ లో బ్రాంజ్ మెడల్ సాధించింది. అదేవిధంగా ఫరియా ఖానం ట్రెడిషనల్ బేర్ హ్యాండ్ లో బ్రాంజ్ మెడల్ సాధించగా బాలుర విభాగంలో తాడూరి సాయి దీక్షిత్ దౌశులో బ్రాంజ్ మెడల్ సాధించాడు. జిల్లా ఊషు అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర అమేచూర్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి, జిల్లా కోచ్ అబ్దుల్ ఓమర్ సుశిక్షణలో వీరు అంచలంచలుగా రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడం గమనారం. ఈ సందర్భంగా కోచ్ అబ్దుల్ ఓమర్ విజేతలను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# నవంబర్ 16న జరిగే బీడీ యూనియన్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి




### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య

### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్ల విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నవంబర్ 16న నిర్వహించనున్న బీడీ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బీడీ కార్మిక సంఘానికి సంబంధించిన జిల్లా మహాసభలు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో బీడీ కార్మిక సంఘం మహాసభలు నవంబర్ 16వ తేదీన నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు జిల్లాలోని బీడీ కార్మికులు, టేకేదారులు, బట్టి వాల, ప్యాకర్లు తదితరులు పెద్ద సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో బీడీ కార్మికులకు 26 రోజుల పని కలిపించాలని, టేకేదారుల కమిషన్ పెంచాలని, ఇతర కార్మికుల వేతనాలు పెంచాలని, బీడీ పరిశ్రమపై జీఎస్టీని ఉపసంహరించుకోవాలని, డేంజర్ బొమ్మ గుర్తును రద్దు చేయాలని, కార్మికుల కనీస పెన్షన్ ఏడున్నర వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం జీవన భృతి 4016 అమలు చేయాలని తదితర డిమాండ్లతో పాటు జిల్లాలో బీడీ పరిశ్రమ అభివృద్ధిపై మహాసభలో చర్చించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు పోరాటానికి కార్మిక వర్గాన్ని సన్నద్ధం చేయటం కోసం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలో జిల్లాలోని కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, నాయకులు ఎస్. విలాస్, బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, ముక్కరం, గోవర్ధన్ ఇతర రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు టి. చక్రపాణి, బీడీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భానుచందర్, నాయకులు దుంపిన మహేష్, ఎం. మల్లు భాయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పుల్లయ్య అరెస్టులో కాంగ్రెస్, భట్టి విక్రమార్క గానీ ఎలాంటి సంబంధంలేదు

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి

టైమ్స్ అఫ్ వార్త-చింతకాని



మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య అరెస్టులో కాంగ్రెస్ పార్టీకి గాని భట్టి విక్ర మార్క గానీ, మల్లు నందిని గాకి గాని ఎలాంటి సంబంధంలేదు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి పేర్కొన్నారు. చట్టపరంగా సబ్ స్టేషన్ ముందు విద్యుత్ శాఖ తో రైతు మరణించిన జరిగిన సంఘటనలో పోలీస్ అధికారులు కోదుమూరు సబ్ స్టేషన్ ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో జరిగిన సంఘటనలో భాగంగా పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. కానీ ఈ కార్యక్రమంలో జరిగిన సంఘటనపై కాంగ్రెస్ పార్టీపై బురదలటం టిఆర్ఎస్ పార్టీకి తగదని అట్టి కేసులో లచ్చగూడెం గ్రామంలో కాంగ్రెస్ కుటుంబాలకు చెందిన వారు కూడా ఉన్న సంగతి టిఆర్ఎస్ వారికి తెలియకపోవచ్చు మేమే పెట్టి ఉంటే కాంగ్రెస్ వారిని కేసుల్లో పెట్టె వరం కాదు కదా .ఇది గుర్తుంచుకోవాలని టిఆర్ఎస్ వారికి విజ్ఞప్తి

# ఓపెన్ హౌజ్ ప్రారంభించిన అదనపు పోలీస్ కమీషనర్ కోటేశ్వరరావు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్




పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా ఫ్లాగ్ డే సందర్భంగా నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సింధు శర్మ ఆదేశాల మేరకు అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్) కోటేశ్వర రావు పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్ ) కోటేశ్వర రావు ఓపెన్ హౌజ్ కార్యాక్రామాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ఓపెన్ హౌజ్ కార్యాక్రమంలో 303 రైఫిల్, ఎస్. ఎల్. ఆర్. ఇన్సాస్, ఎ.కె. 47, 9 ఎమ్. ఎమ్ కార్బన్, గ్యాస్ గన్, యాంటి రైడ్ గన్, పిస్టల్, రివాల్వర్, గ్రెనేటు, ఎల్.ఎమ్.జి, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, కమ్యూనికేషన్స్ విభాగాల గురించి క్షుణ్ణంగా వివరించారు. కాకతీయ మహిళా కాలేజీ, ప్రభుత్వ మెడికల్ కాలేజీ, నిశిత డిగ్రీ మహిళా కాలేజీ విద్యార్థులకు ఓపెన్ హౌజ్ లో ఆయుదాల గురించి అవగాహన నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో అదనపు పోలీస్ కమీషనర్ ( ఎ.ఆర్ ) శంకర్ నాయక్, ఆర్మ్డ్ రిజర్వు ఎ.సి.పి నాగయ్య, ఫారెన్సిక్ హెచ్.ఓ.డి డాక్టర్ నాగమోహన్ రావు, రిజర్వు ఇన్స్పెక్టర్స్ సతీష్ కుమార్, శ్రీనివాస్, తిరుపతి, శేఖర్, ఎన్.ఐ.బి ఇన్స్పెక్టర్ ప్రసాద్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడితో ఆయిల్ పామ్ సాగు పెంచాలి



### జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న

టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం నరసింహులపేట మండలం లోని పలు గ్రామాల్లో రైతుల వరి పొలాల వద్ద కు వెళ్లి వారిని కలిసి, పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేసి ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం పొందాలని విజ్ఞప్తి జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్నచేశారు. పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టి రైతులు పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్, డిమాండ్ ఉన్న ఉద్యాన పంటలు సాగు చేయాలని తెలిపారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలని, కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రవి, వేముల రామిరెడ్డి, రవి, రేక యాకన్న, వెంకటేష్, వెంకన్న, బానోతు పంతులు, నరేష్, ఉద్యాన అధికారి %రాజీ% శాంతి ప్రియదర్శిని, టి. జి. ఆయిల్ ఫెడ్ జిల్లా ఇన్చార్జి రాములు, ఫీల్డ్ అధికారులు మమత, వెంకట్, అనిల్ మరియు బిందు సేద్య ప్రతినిదులు అశోక్, ప్రసాద్ బాబు మొదలైన వారు పాల్గొన్నారు

# ఉత్సవాన్ని విజయవంతం చేయాలి






టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి శతగల ఆరాధన ఉత్సవాన్ని విజయవంతం చేయాల్సింది గా కార్యక్రమ నిర్వాహకులు ప్రతాప శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న ఆదివారం బోధన్ లో ఉన్న శఖర్ నగర్ లోని శ్రీరామ్ మందిర్ లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. వారి తల్లిదండ్రులైన స్వర్గీయ ప్రతాప అన్నపూర్ణ స్వర్గీయ రామకృష్ణయ్య జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దాదాపుగా 100 పైచిలుకు సంగీత ఈ కార్యక్రమంలో సంగీత సాధకులు విధ్వాంసులు పాల్గొంటున్న ప్రముఖ సంగీత ఆచార్యులు డాక్టర్ మండా సర్వేశ్వరరావు, డాక్టర్ టి. స్వప్న రాణి, రాకేష్ వైద్య, అతిథులుగా శేష తల్ప సాయి, కందకుర్తి యాదవ రావు, డాక్టర్ కాసర్ల నరేష్ రావు పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమానికి సంగీత సాహిత్య అభిమానులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకుల పక్షాన ప్రతాప గౌరీ శంకర శాస్త్రి, ప్రతాప సాయి బాబా తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సంగీతాచార్యులు డాక్టర్. టి స్వప్న రాణి, డాక్టర్ కాసర్ల నరేష్ రావు, చంద్రాచార్య భాస్కర్ రాజు పాల్గొన్నారు.

# నిరసన కార్యక్రమంలో లచ్చగూడెం గ్రామ ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

ప్రజాస్వామ్యంలో ధర్నాలు, రాస్తారోకో లు సహజం.
కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఓ రైతు విద్యుత్ షాక్ తో మరణిస్తే, పార్టీలకతీతంగా బాధిత రైతు కుటుంబానికి న్యాయం జరిగేందుకు పార్టీలకతీతంగా పోరాడాలి.రైతు గూని ప్రసాద్ మృతితో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఎక్స్ గ్రేషయా ఇప్పించాలని ఉద్దేశ్యంతోబి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య నిరసన కార్యక్రమంలో మద్దతుగా పాల్గొన్నారు. దీనిని సాకుగా చూపి ఆయనపై రాజకీయా కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడకూడదు . ఇలాంటి చర్యలను లచ్చగూడెం గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా ఖండిస్తున్నాం.

# పెంట్యాల పుల్లయ్య అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం



### చింతకాని బీజేపీ మండల శాఖ

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

ప్రజాస్వామ్యంలో ధర్నాలు, రాస్తారోకో లు సహజం. రాజకీయ పార్టీల అంతిమ లక్ష్యం ప్రజాశ్రేయస్సు. కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఓ రైతు విద్యుత్ షాక్ తో మరణిస్తే పార్టీలకతీతంగా బాధిత రైతు కుటుంబానికి న్యాయం జరిగేందుకు పార్టీలకతీతంగా పోరాడాలి.రైతు గూని ప్రసాద్ మృతితో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఎక్స్ గ్రేషయా ఇప్పించాలని ఉద్దేశ్యంతో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య నిరసన కార్యక్రమంలో మద్దతుగా పాల్గొన్నారు.దీనిని సాకుగా చూపి ఆయనపై రాజకీయా కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడకూడదు .అయ్యప్ప స్వామి మాలధారణలో ఉన్నా కూడా కనీసం హిందూ ధర్మానికి విలువ ఇవ్వకుండా గోరాతి ఘోరంగా ఉగ్రవాదులను తీసుకువెళ్లినట్టుగా బలవంతంగా లాక్కొని వెళ్లడం సభము కాదు, ఇలాంటి చర్యలను బీజేపీ మండల శాఖ తీవ్రంగా ఖండిస్తుందిఅని చింతకాని బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి తెలిపినారు.

# రూ.28.30 లక్షల విలువ గల డిజిటల్ రేడియో సిస్టంను ప్రారంభించిన రోటరీ 3150 గవర్నర్ శరత్ చౌదరి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో నూతనంగా అందుబాటులోకి తెచ్చిన రూ. 28.30 లక్షల విలువ గల రేడియో సిస్టం ను తెలంగాణ, ఆంధ్ర రీజియన్ ప్రాంత 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ రొటేరియల్ శరత్ చౌదరి ప్రారంభోత్సవం చేశారు. తన అధికారిక పర్యటనలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ నకు విచ్చేసి స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోటరీ గ్లోబల్ గ్రాంట్ సహకారంతో ఏర్పాటుచేసిన రూ.28.30 లక్షల విలువ గల నూతన డిజిటల్ రేడియోగ్రఫీ వ్యవస్థను ప్రారంభించారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ శరత్ చౌదరి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ గ్లోబల్ గ్రాంట్ క్రింద రోటరీ క్లబ్ ఆఫ్ అట్లాంట, సౌత్ రోటరీ క్లబ్ ఆఫ్ బాల్విన్, రోటరీ క్లబ్ ఆఫ్ సింగపూర్, రోటరీ క్లబ్ ఆఫ్ గ్లోబల్ సహకారంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి డిజిటల్ రేడియోగ్రఫీ సిస్టంను అందజేశామన్నారు. ఈ ఎక్రే మిషిన్ ప్రత్యేకతను వివరిస్తూ ఒక నిమిషం వ్యవధిలోనే ఫిలిం ని డిజిటల్ టెక్నాలజీ ద్వారా డాక్టర్ కు వాట్సాప్ సందేశంలో పంపించడం జరుగుతున్నదన్నారు. దీని ద్వారా చికిత్స మరింత వేగవంతంగా అందుతుందని, ఈ ప్రత్యేక మిషిన్ ద్వారా ప్రజలకు మరింత సహకారాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి ఏడి, రేడియాలజీ హెచ్ ఓ డి, పిడిజి ధాత్రిక గౌతమ్, రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కార్యదర్శి గంగారెడ్డి, కోశాధికారి భరత్ పటేల్, జ్ఞాన ప్రకాష్, రామకృష్ణ, డాక్టర్ హరిశ్ స్వామి, గ్లోబల్ విజడ్ సభ్యులు సురేన్ పోరూరి, వేద్ ప్రకాష్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

### సీపీఎం మండల కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

ప్రజాస్వామ్యంలో ధర్నాలు, రాస్తారోకో లు సహజ రాజకీయ పార్టీల అంతిమ లక్ష్యం ప్రజాశ్రేయస్సు కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఓ రైతు విద్యుత్ షాక్ తో మరణిస్తే, పార్టీలకతీతంగా బాధిత రైతు కుటుంబానికి న్యాయం జరిగేందుకు పార్టీలకతీతంగా పోరాడాలి.రైతు గూని ప్రసాద్ మృతితో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఎక్స్ గ్రేషయా ఇప్పించాలని ఉద్దేశ్యంతో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య నిరసన కార్యక్రమంలో మద్దతుగా పాల్గొన్నారు. దీనిని సాకుగా చూపి ఆయనపై రాజకీయా కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడకూడదు . ఇలాంటి చర్యలను సీపీఎం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది.

TIMES OF VARTHA (26-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/26/2024 6:11 AM Page 5



## గవర్నర్ కలిసిన బిజెపి నాయకులు





టైమ్స్ ఆఫ్ వార్త-ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మని ఖమ్మం గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసిన భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ గల్లా సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శిలు నున్నా రవికుమార్ , బుక్య శ్యామ్ రాథోడ్ , ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య ,పసుమర్తి సతీష్ , కొంచెం కృష్ణారావు లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ సైన్యం లాంటిది

**బూత్ స్థాయి నుండి సేవాదళ్ బలోపేతం చేస్తేనే కాంగ్రెస్ బలపడుతుంది**

**నామినేటెడ్ పదవులలో సేవాదళ్ నాయకులకు అవకాశం కలిపేస్తాం**

**గాంధీభవంలో నిర్వహించు శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి**

**సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదాద్రి జిల్లా ఇంచార్జ్ మహంకాళి దాసు**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజాపాలన నిర్వహిస్తూ నిరుద్యోగులకు ఉపాధి కల్పనతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని సేవాలాల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ మహంకాళి దాస్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో పలు జిల్లాల సేవాదళ్ అధ్యక్షులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన సేవాదళ్ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక లాంటిదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బలపడాలంటే సేవాదళ్ ని కూడా ఈ స్థాయిలో అభివృద్ధిపరిచేందుకు పటిష్టమైన కార్యకారణ ప్రణాళిక తీసుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. సేవాదళ్ కాంగ్రెస్ పార్టీకి సైనికులు లాంటిదని, సైన్యం పటిష్టంగా ఉంటేనే పార్టీ పటిష్టంగా ఉంటుందని ఆయన సుదీర్ఘంగా వివరించారు. హైదరాబాద్ మూసీ సుందరీకరణలో భాగంగా మూసి ప్రక్షాళన చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న బృహత్తర కార్యక్రమానికి ప్రతిపక్షాలు ఓర్వ లేక విమర్శిస్తున్నాయని ఆయన ఎండగట్టారు, అందుకుగాను సేవా దళ్ నాయకులు, కార్యకర్తలు ప్రతిపక్షాల కుటిల రాజకీయాల ను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కోరారు. రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు ఆదేశాల మేరకు సేవాదళ్ ను ప్రతిష్టపరిచేందుకు సమావేశాలు నిర్వహించడమే గాక ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు పటిష్టమైన కార్యచరణ ప్రణాళికతో ముందుకు సాగిపోతున్నామన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నవంబర్ 20 గాంధీభవన్ ఆవ రణలో నిర్వహించు కార్యక్రమంలో వేలాదిగా సేవాదళ్ నాయ కులు కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా హైదరాబాద్కు సమీపంలోని యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి 500 మంది సేవాదళ్ వాలంటరీలతో పాటు మండల,గ్రామ, పట్టణన బూత్ స్థాయి నుండి కార్యకర్తలను తరలించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొందుతున్న నామి నేటెడ్ పోస్టులలో సేవా అభివృద్ధి కోసం పనిచేసిన నాయ కులను గుర్తించి పోస్టులను ఇవ్వనున్నదని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. రాష్ట్రంలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేయాడమే గాక పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, శ్రీనివాస్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి,పొత్నాక్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, యాదాద్రి జిల్లా సేవాదల్ అధ్యక్షులు సామల రవీందర్, జనగాం జిల్లా సేవాదళ్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ వాజిద్, మహిళా అధ్యక్షురాలు స్వాతి, కాంగ్రెస్ సేవాదళ్ మహిళా జిల్లా అధ్యక్షులు చప్పుడు శిరీష ,ఉమారాణి, బ్లాకు అధ్యక్షులు నరసింహ, వేషాల రాజు, యాదగిరిగుట్ట అధ్యక్షులు రాజేష్, తుర్కపల్లి అధ్యక్షులు నరసింహ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురం మండల విలేఖరుల నూతన కమీటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని నూతనంగా విలేఖరుల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశానికి నిజం రిపోర్టర్ సింగం కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ సమాజాన్ని వెలికి తీసే అటువంటి ప్రయత్నం చేసేటటువంటి కార్యక్రమాన్ని కేవలం విలేఖరులకే సాధ్యపడుతుందన్నారు. మండలంలోని అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు తమ శ్రమ ఫలితాల ద్వారానే నేడు రూపురేఖలు మారుతున్నాయని అన్నారు. చిన్న పెద్ద అనే పత్రికల ద్వారా నేడు సమాజంలో జర్నలిస్టులు అవమాన పరిచే లాగా ప్రయత్నం చేస్తున్నటువంటి కొంతమంది వ్యక్తులను వారు చిన్న పత్రిక పెద్ద పత్రిక అనే తారతమ్యం లేకుండా చూసుకోవాలి అన్నారు. అనంతరం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా రేవనపల్లి బుగ్గ రాములు, ఉపాధ్యక్షులుగా చిలుకూరి శ్రీనివాస్, సింగం కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గజం శ్రవణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా చిలువేరు జంగయ్య,కైసర్, కోశాధికారిగా పల్లె వెంకట్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆందోజు వెంకటాచారి,పిట్ట కృష్ణ,మంధుగుల సాయికిరణ్,పుష్కాగుల గిరి, పాత్రికేయులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ కాలనీలో సెంటర్ డివైడర్ పనుల పరిశీలన

**కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు.**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వివేకానంద నగర్ కాలనీ లో సుమారు కోటి యాభై లక్షల రూపాయలతో మొదలైన సెంటర్ డివైడర్ సిమెంట్ రోడ్డు పనులను ఏఈ శ్రావణి స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వివేకానంద నగర్ కాలనీలో సెంటర్ డివైడర్ లేక పాదచార్లు మోటార్ సైకిల్ వాళ్ళు రోడ్డు క్రాస్ చేస్తూ యాక్సిడెంట్లకు గురైతున్నారు. ట్రాఫిక్ కి కూడా ఇబ్బంది అవుతుంది కావునా, సెంటర్ డివైడర్ పనులు అలాగే సిమెంట్ రోడ్డు పనులు తొందరగా నాణ్యతతో చేసి ప్రజలు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరావు, రామకృష్ణ స్ట్రీట్ అధ్యక్షులు పురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా కు గురైన స్మశానవాటిక స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణారావు

**కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**స్మశానవాటిక స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించడం సిగ్గు చేటు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం లోని ప్రశాంత్ నగర్ పాత కోర్ట్ భవనం ఎదురుగా ఉన్న స్మశానవా టిక స్థలాన్ని ఇటీవల కొందరు వ్యక్తులు తప్పుడు సర్వే నంబర్లతో కబ్జా చేస్తున్నట్లు దయార్ గూడా బస్తీ వాసులు..స్థానికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురావడం జరిగింది. దీంతో శుక్రవారం ఉదయం స్థానికులు బస్తీవాసులతో కలిసి స్మశానవాటికను పరిశీలించారు. సర్వే నంబర్ 200 లులో సుమారు ఐదు ఎకరాలకు పైగా భూమినీ స్మశాన వాటిక కోసం వదలటం జరిగిందని ఇందుకు అధరంగా రెవెన్యూ రికార్డులు ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు శ్మశాన వాటిక అధీనంలో ఉన్న భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నించడం సిగ్గు చేటని, కబ్జాదారులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. జీహెచ్ఎంసి రెవెన్యూ, పోలీసు అధికారులు ఈ విషయమై తగిన విచారణ చేసి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రశాంత్ నగర్ ప్రాంతంలో నాలాలు స్మశాన వాటికలను కబ్జా చేస్తున్న వారిపై మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## అల్లాపూర్ డివిజన్ గ్యార్మీ షరీఫ్ వేడుకలో పాల్గొన్న ఇంచార్జి బండి రమేష్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమీర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అల్లాపూర్ డివిజన్ సఫదర్నగర్లో నిర్వహించిన గ్యార్మీ షరీఫ్ శుభ సందర్భం గా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మూడువేల మందికి అన్నదానం కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, మొయిజుద్దీన్, విటల్ రెడ్డి, కనకయ్య, సయ్యద్ ఐజాజ్ , మస్తాన్ రెడ్డి, నజీర్, ఇర్ఫాన్, శివ చౌదరి, సంతోష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## మహిళ ఆత్మహత్య యత్నం.. చికిత్స పొందుతూ మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో గతవారం రోజుల క్రితం ఓ మహిళ బాత్రూం శుభ్రపరిచే యాసిడ్ సేవించి ఆత్మహత్య యత్నానికి కు పాల్పడింది.వారం రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందింది.స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన బోదాస్ శిరీష (24) అనే మహిళ కుటుంబ కలహాలతో, అదనపుకట్నం వేధింపులతో గతవారం రోజుల క్రితం పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. విషయాన్ని గమనించిన భర్త సంతోష్ ఆమెను నిజామాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అపస్మారక స్థితిలో ఉన్న శిరీషను మెరుగైన చికిత్స కొరకు గురువారం హైదరాబాద్ లోని ఉ స్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందిందని వారు తెలిపారు.మృతురాలి భర్త బోదాస్ సంతోష్ టిప్పర్ నడుపుతూ ఉండేవాడని, టిప్పర్ కొనుగోలు చేసేందుకు అత్తింటివారు అదనపు కట్నం కోసం వేదంపులకు గురిచేస్తే గతంలో రూ.లక్షన్నర ఇవ్వడం జరిగిందని తెలిపారు. కొన్నిరోజులు బాగానే ఉన్నా మళ్ళీ అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేయడంతో తట్టుకోలేక శిరీష ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి తండ్రి గుంజ మైసయ్య పోలీస్ లకు పిర్యాదు చేసాడు.మైసయ్య పిర్యాదు మేరకు విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎడపల్లి పోలీసులు తెలిపారు.

## తొలగించిన హాస్పిటల్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

**ఏఐటియుసి నేత దుబాస్ రాములు**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ , ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటియుసి బాన్సాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బాన్సువాడ సహాయ కార్మిక శాఖ కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం జూనియర్ అసిస్టెంట్ షేక్. దావూద్ కి ఇవ్వడం జరిగింది. దీనిని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ బిచ్కుంద కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హాస్పటల్లో పనిచేస్తున్న పేషంట్ కేర్, సెక్యూరిటీ, శానిటేషన్ మొత్తం ఏడుగురు కార్మికులను సంబంధిత కాంట్రాక్టర్ విధుల నుంచి తొలగించడం అన్యాయమని మరియు వీరికి రావాల్సిన బకాయి వేతనాలు కూడా చెల్లించకపోవడం దుర్మార్గమని ఆయన తెలిపారు. కార్మిక శాఖ అధికారి స్పందించి సంబంధిత అంబేద్కర్ ఎంటర్ప్రైజెస్ సెక్యూరిటీ సర్వీసెస్ అనే ఏజెన్సీ కాంట్రాక్టర్ పై చర్య తీసుకొని ఏడుగురు కార్మికులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్ కార్మికులను అకారణంగా సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి అన్యాయంగా తొలగించారని ఆయన తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్ తొలగించబడ్డ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు రావలసిన బకాయి వేతనాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ఇమ్రాన్, విట్టల్, సుభాష్, శ్రద్ధ, బాలామణి, తదితరులు, పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారం భించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా పూజలందుకుంటున్న పెద్దమ్మ తల్లి అమ్మవారికి ఆలయాన్ని నిర్మించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు. కాలనీ ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, అగ్రవాసు, పి.మహేష్, కె.నాగయ్య గౌడ్, సౌందర్య, వాలి నాగేశ్వరరావు, మహేష్, నాగేష్, మధూమ్, కృష్ణ, గోపిచారి, రాజు, బాలు, శ్రీను, తిరుపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్కీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సులు



విద్యాసంస్థలలో గ్రామాలలో అవగాహన కల్పిస్తున్న భాను కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్ర హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ మండలి సంస్థ ఆదేశాల మేరకు స్కీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా లోని గ్రామాలు, విద్యాసంస్థలలో గత రెండు నెలలుగా ఐ ఈ సి ప్రజా కార్యక్రమంలో భాగంగా ప్రాణాంతక హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధుల పట్ల అప్రపత్తంగా ప్రజలు ఉండాలని ఆహ్వాన సదస్సులను నిర్వహిస్తున్నామని స్కీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కొండమడుగు భాను కుమార్ తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో పీజీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఐ ఈ సి హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధులు పట్ల చర్చ కార్యక్రమం చేపట్టి ఆహ్వాన కల్పిస్తున్నామని తెలిపారు. హెచ్ఐవి అని ప్రాణాంతక వ్యాధి నాలుగు మార్గాల ద్వారా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. అందులో భాగంగా కలుషితమైన సూదులు చిరంజీవిల ద్వారా మరియు పరీక్ష చేయకుండా రక్తమార్పిడి చేయడం ద్వారా మూడు హెచ్ఐవి ఉన్న గర్భిణీ జన్మనిచ్చే బిడ్డలకు ఈ వ్యాధి సోకే అవకాశం ఉందని. అంతేగాక సురక్షితం కానీ లైంగిక సంబంధాల ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి సోకే అవకాశం ఉందని ఆయన వివరించారు. ఈ వ్యాధి 18 సంవత్సరాల నుండి 36 సంవత్సరాలలోపు ఉన్న వారికి ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. హెచ్ఐవి వ్యాధి నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.అంతేగాక హెచ్ఐవి వ్యాధి సోకిన వారికి ఏ ఆర్ టి చికిత్స గురించి, హే వ్యాధి లక్షణాలు ఉన్నవారికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించాల్సి ఉందని తెలిపారు. ప్రజలు విద్యార్థిని విద్యార్థులు ఈ వ్యాధుల పట్ల అవగాహన కల్పించుకొని ఇతరులకు సవివరంగా వివరించినప్పుడే ఈ వ్యాధి ప్రబలకుండా అడ్డుకోగలుగుతామని కొండమడుగు భాను కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సందీప్, ఓ ఆర్ డబ్ల్యు సంతోష, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

# అతివేగంతో ఆగి ఉన్న వాహనాన్ని ఢీ.. డ్రైవర్‌కు గాయాలు

వాహనంలో ఉన్న గోవులని గోశాలకు తరలింపు





టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

అతివేగంతో ఆగి ఉన్న లారీని డీసీఎం వాహనం ఢీ కొట్టిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. అర్వపల్లి ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అర్వపల్లిలో శుక్రవారం తెల్లవారుజామున శ్రీకాకుళం నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న డీసీఎం వాహనం ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. డీసీఎం ముందు భాగం స్వల్పంగా డ్యామేజ్ కాగా, డ్రైవర్ కేతావత్ కళ్యాణ్‌కు గాయాలయ్యాయి. అదే సమయంలో పెట్రోలింగ్ డ్యూటిలో ఉన్న ఏఎస్ఐ రాములు, హెూమ్ గార్డ్ నాగయ్యలు సంఘటన స్థలానికి చేరుకొని, వాహనాన్ని తనిఖీ చేశారు. ఆ వాహనంలో ఎటువంటి అనుమతి పేపర్లు లేని 56 గోవులని(40 ఆవు దూడలు, 16 కోడె దూడలు) అక్రమ రవాణా నిర్వహిస్తున్నారు. పోలీసులు వెంటనే గాయపడిన డ్రైవర్‌ను 108లో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. వెంటనే మరొక వాహనంలో 60 గోవులను హైదరాబాద్‌లోని గోశాలకు తరలించి, గాయాలపాలైన మిగతా 13 గోవులను స్థానిక పూజారి గోశాలకు తరలించినట్లు తెలుస్తోంది. అనంతరం డీసీఎంను, ఇద్దరు కూలీలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

# సేవాదళ్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు







టైమ్స్ఆఫ్ వార్త-బ్యూరో:

బ్రిటీష్ వలస పాలన విముక్తి నుండి స్వాతంత్ర్యం కోసం భారతదేశం చేసిన పోరాటంలో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ముఖ్యమైన పాత్రను పోషించిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తల సమీక్షా సమావేశంను భువనగిరి రహదారి బంగ్లాలో జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనీ, నూతన కార్యవర్గ సభ్యుల నియామకాలు, నవంబర్ 20వ తేదీన గాంధీభవన్లో జరగబోయే అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలు, ఇతర అంశాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ సేవాదళ్ ను పటిష్టం చేయాలన్నారు. టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ సూచనల మేరకు ఈ సమావేశంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాడు అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రధాన మలుపుకు నాంది పలికిందన్నారు. బ్రిటిష్ పాలకుల దుష్ట పాలన విముక్తి కోసం అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఉద్యమం చేస్తే, నేడు రాహుల్ గాంధీ బీజేపీ ముక్త భారత్ కోసం భారత్ జోడో న్యాయ యాత్ర చేస్తున్నారనీ అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన మొదలుపెట్టిన పది నెలల్లోనే ఎన్నో అద్భుతాలు చేశారన్నారు. ఒకవైపు అభివృద్ధి, ఒకవైపు సంక్షేమం చేస్తూనే నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి సిఎం రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారనీ కొనియాడారు. మూసినది ప్రక్షాళన, ఫోర్త్ సిటీ, హైడ్రాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోతన ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పిట్టల బాలరాజ్, సుంకర శ్రీనివాస్ రెడ్డి, షేక్ వాజిద్, జనగాం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, భువనగిరి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు శిరీష, భువనగిరి టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వాతి, కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహా పాదయాత్రకు బయలుదేరిన మాల మహానాడు నాయకులు




టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

మాలల మహా పాదయాత్రకు నాగారం మండలం నుండి వివిధ గ్రామాల మాల మహానాడు నాయకులు శుక్రవారం నాడు భద్రాచలం కు బయలుదేరి వెళ్ళినారు. బయలుదేరి వెళ్లిన వారిలో మాల మహానాడు జిల్లా నాయకులు గొడిశాల అనిల్ చిలుకూరి చిరంజీవి ఫణిగిరి మాల మహానాడు గ్రామ శాఖ అధ్యక్షులు గోరంట్ల లక్ష్మయ్య చిలుకూరి మణికుమార్ బూరుగుల ఎల్లయ్య యాట వినోద్ బందెల శేఖర్ నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక ప్రసాద్. తదితరులున్నారు.

# సీఐటీయూ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో మున్సిపల్ కార్మికులందరూ కలిసి శుక్రవారం చలో హైదరాబాద్ కు బయలుదేరి వెళ్ళినారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎండి ఖలీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కార్మికులందరూ కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని సమస్యల పరిష్కారం కోసం సిఎండిఏ ఆఫీస్ ముట్టడికి సమస్యలు పరిష్కారం కోరుతూ హైదరాబాద్ వెళుతున్నాము ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బుజ్జి గారి సాయిలు, కార్యదర్శి మేతారి రాజు, శివ రాజులు, కంటి రాజేష్, ముక్క గళ్ళ సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

# నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన యువకులకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం జక్కల్ దాని తాండ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హీరాలాల్ , ఉపాధ్యాయులు వాజిద్ అలీ, గ్రామ యువనేత రవి, అంగన్వాడి మేడం, గ్రామస్తులు వారి ఆధ్వర్యంలో శుక్రవారం జక్కల్ దాని తాండ గ్రామం నుండి నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలోకి ఎన్నిక కాబడిన సంతోష్ , జీవన్, లను పాఠశాల తరఫున విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది.మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీపీ ఎస్ జక్కల్ దాని తాండప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయూనికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

కోనారెడ్డి చెరువులో ఉచిత చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మత్స్యకారులు అడగకపోయినా ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేస్తున్నామని, మత్స్యకారుల ఆర్థికంగా బలపడాలనే సదుద్దేశ్యంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట పట్టణంలోని కోనారెడ్డి చెరువులో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తులను ప్రోత్సాహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో వెలుగులు నింపడమే తమ లక్ష్యమన్నారు. చేపపిల్లల పంపిణీ వల్ల భవిష్యత్‌లో మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురువాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని అన్ని చెరువుల్లో మత్స్యశాఖ తరుపున చేపల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతీ చెరువుకు మూడు రకాల చేప పిల్లలు ఇస్తున్నామన్నారు. కట్ల, రోగు, మ్రిగాలా వంటి మూడు రకాల చేప పిల్లలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మండలంలోని 55 చెరువులు, కుంటలలో చేపలు వదలడం జరుగుతుందని, వర్ధన్నపేట కోనారెడ్డి చెరువులో ఒక లక్ష నలభై వేల చేప పిల్లలను వదలడం జరిగిందని తెలిపారు. దమ్మన్నపేట గ్రామంలో 87 వేల చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, జిల్లా మత్స్యశాఖ అధికారిని నాగమణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు మైస సురేష్, జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మత్స్య విభాగం జిల్లా అధ్యక్షులు గుడిబోయిన సారంగపాణి, కౌన్సిలర్లు సమ్మెట సుదీర్, తుమ్మల రవిందర్, సొసైటీ అధ్యక్షులు సుధాకర్, నాయకులు సిలువేరు శ్రీధర్, ఐత సుధాకర్, పులి శ్రీనివాస్, శ్రీపాద సత్యం, మహ్మద్ చోటు, కొండేటి బాలకృష్ణ, అన్వర్, పోశాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# దేశ, రాష్ట్ర ప్రజల క్షేమం కోసం ఉపవాస ప్రార్ధనలు

ఘనంగా ముగిసిన 50 రోజుల ఉపవాస ప్రార్ధనలు

కల్వరి గాస్పల్ హీలింగ్ ప్రేయర్ మినిస్ట్రీస్ పాస్టర్ సాల్మన్ రాజ్ రజిత





టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

భారతదేశం, దేశ పౌరులు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సురక్షితంగా ఉండాలని కోరుతూ యాభై రోజుల ఉపవాస ప్రార్ధనలు చేపట్టినట్లు కల్వరి గాస్పల్ హీలింగ్ ప్రేయర్ మినిస్ట్రీస్ పాస్టర్ సాల్మన్ రాజ్ రజిత తెలిపారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలోని కల్వరి గాస్పల్ హీలింగ్ ప్రేయర్ మినిస్ట్రీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాభై రోజుల ఉపవాస ప్రార్ధనల ముగింపు సభలో పాస్టర్ సాల్మన్ రాజ్ రజిత దంపతులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ సాల్మన్ రాజ్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి కొరకు ఉపవాస ప్రార్ధనలు చేయడంతోపాటు, దేశ ప్రజల సంక్షేమం కోసం ఏసుక్రీస్తు ఆశీర్వాదం పొందాలని ప్రత్యేక ప్రార్ధనలు చేసినట్లు తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి కల్వరి గాస్పల్ హీలింగ్ ప్రేయర్ మినిస్ట్రీస్ లో యాభై రోజుల పాటు ప్రపంచ శాంతి కొరకు ఉపవాస ప్రార్ధనలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జోసఫ్ ప్రభాకర్, ఆనంద్ రాజ్, సుధాకర్, రమేష్ కేరి, వినయ్, రాకేష్ పాల్, సంఘు పెద్దలు, పరిచారకులు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (26-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/26/2024 6:11 AM Page 7



## 108 సిబ్బంది సేవలు అభినందనీయం

**సేవలను కొనియాడిన సికేఎం ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది**



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన కిన్నెర నాగమణి వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రికి పురిటినొప్పులతో వచ్చిన ఆమెను పరీక్షించిన వైద్యులు కడుపులో పాప మోషను మింగినాడు అని చెప్పారు. అదునాతన పరికరాల అవసర నిమిత్తమై, నాగమణి కుటుంబ సభ్యులతో చర్చించి ఇక్కడే ప్రసవం చేయమంటారా... వరంగల్ వెళ్తారా... అని అడిగి, తోడుగా ఇద్దరు వైద్యులను అందుబాటులో ఉంచుతామని చెప్పడంతో సరే అని ఒప్పుకున్న తర్వాతే వరంగల్ సీకేఎం ఆసుపత్రికి వెళ్లేందుకు 108 వాహనంకు ఫోన్ చేశామని తెలిపారు. అంబులెన్స్ సిబ్బందికి ఫోన్ వచ్చిన వెంటనే స్పందించి, అంబులెన్స్ టెక్నీషియన్ సి.హెచ్.సి. వర్ధన్నపేట ఆసుపత్రికి చేరుకొని బాలింతను అంబులెన్సులో తీసుకొని వెళుతున్న క్రమంలో మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ అవడంతో అంబులెన్స్ సిబ్బంది చాకచక్యంగా ఆమెకు సుఖ ప్రసవం చేయగా పండంటి మగ శిశువుకు జన్మనిచ్చింది. అంబులెన్సు సిబ్బంది సుఖ ప్రసవం చేయడంతో సికేఎం ఆసుపత్రి సిబ్బంది, నాగమణి బంధువులు, కుటుంబ సభ్యులు టెక్నీషియన్ కొత్తూరి సదానందం, పైలట్ ఎల్లగౌడ్ లను అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు. నాగమణి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... వరంగల్ సికేఎం ఆసుపత్రిలో ఉన్నటువంటి అదునాతన పరికరాలు రాష్ట్ర ప్రభుత్వం వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలని కోరారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లి కానుక కళ్యాణలక్ష్మి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

పేదింటి ఆడబిడ్డ పెళ్లి కానుకగా కల్యాణ లక్ష్మి, శాదిముభారక్ పథకం ఎంతగానో దోహద పడుతుందని, ఎంతో మంది నిరుపేద అడబిడ్డలందరికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా ఒక లక్ష పదహారు రూపాయలు అందజేస్తూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పెద్ద దిక్కయ్యారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట నియోజక వర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, శాదిము భారక్ చెక్కులను ఎమ్మెల్యే నాగరాజు లబ్ధిదారులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజల కళ్లల్లో ఆనందం చూసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. వర్ధన్నపేట మండలంలో 37 మంది లబ్ధిదారులకు రూ.37 లక్షల రూపాయల విలువ గల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, తహసీల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీఓ



వెంకటరమణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు మైస సురేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్య విభాగం జిల్లా అధ్యక్షులు గుడిబోయిన సారంగపాణి, కౌన్సిలర్లు సమ్మెట సుదీర్, తుమ్మల రవిందర్, నాయకులు పోశాల వెంకన్న, నాయకులు సిలువేరు శ్రీధర్, ఐత సుధాకర్, పులి శ్రీనివాస్, శ్రీపాద సత్యం, మహ్మద్ చోటు, కొండేటి బాలకృష్ణ, అన్వర్, పోశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**ఖబర్దార్ గాదరి కిషోర్ కుమార్ : బిక్కి శ్రీను**



టైమ్స్ఆఫ్ వార్త-నాగారం

ఖబర్దార్ గాదరి కిషోర్ కుమార్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిక్కి శ్రీను హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురించి మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో నీవు చేసిన ఆరాచకాలకే ప్రజలు గత ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఇకనైనా మారకపోతే తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజలు తిరగనియ్యారని అన్నారు. రాజకీయాల్లో అనుభవజ్ఞులు రాష్ట్ర మంత్రి పదవిలో ఉన్నటువంటి గొప్ప వ్యక్తిని కొజ్జా అని మాట్లాడటం నీ డబ్బు బలుపు అహంకారానికి నిదర్శనమన్నారు. మరోసారి కోమటిరెడ్డి కుటుం బం జోలికి వస్తే రాజకీయంగా బొంద పెడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి సోమయ్య, చిప్పలపల్లి ఉపేందర్, కొమ్ము యాకస్వామి, కడియం శ్యాం ప్రసాద్ , పత్తేపురం రాఖి, మల్లెపాక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల భద్రతకే కాటమయ్య రక్షణ కిట్లు

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



కల్లుగీత కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు అందిస్తున్నామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్లుగీత కార్మికులకు కాటమయ్య కిట్ల పంపిణీ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిధిగా పాల్గొని, గౌడన్నలకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కులవృత్తులకు అన్ని విధాలా చేయూత అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలిపారు. కల్లు గీత కార్మికుల ప్రాణాలకు ప్రజా ప్రభుత్వ అభయహస్తం, కాటమయ్య రక్షణ కవచమని అన్నారు. కల్లు గీత కార్మికుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని, ఇక నుంచి కార్మికుడు చెట్టుపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక కిట్లను తయారు చేసిందని, కాటమయ్య రక్షణ కవచం పేరిట 6 పరికరాలున్న కిట్‌ను సిద్ధం చేసిందని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని 194 మంది లబ్ధిదారులకు నేడు భద్రత కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.25 వేలు, ప్రమాదం జరిగితే రూ.15 వేల పరిహారం, ప్రమాదానికి గురై మరణించిన గీత కార్మికులకు రూ.5 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పుష్పలత, సహాయ వెనుకబడిన తరగతుల అధికారి శంకరయ్య, తహసీల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీఓ వెంకటరమణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు మైస సురేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్య విభాగం జిల్లా అధ్యక్షులు గుడిబోయిన సారంగపాణి, హెచ్ డబ్ల్యూ ఓ రవికుమార్, కౌన్సిలర్లు సమ్మెట సుదీర్, తుమ్మల రవిందర్, నాయకులు పోశాల వెంకన్న, నాయకులు సిలువేరు శ్రీధర్, ఐత సుధాకర్, పులి శ్రీనివాస్, శ్రీపాద సత్యం, మహ్మద్ చోటు, కొండేటి బాలకృష్ణ, అన్వర్, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం

**కేసీఆర్, కేటిఆర్ లు చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదు... కృష్ణా రావు**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



హైదరాబాద్ మహా నగరంలో ప్రజల బాగోగులు పట్టించుకో వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కా రంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. శుక్రవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో కేపీహెచ్ బి డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా కేటిఆర్ లు చేసిన అభివృద్ధి ని ప్రజలు మర్చిపోలేదని, హైదరాబాద్ మహా నగరాన్ని ప్రపంచంలోనే ప్రత్యేకమైన నగరంగా తీర్చిదిద్దారని తెలిపారు. గత పదినెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నగరం లోని అన్ని రంగాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సమస్యల పరిష్కారానికి , అభివృద్ధి పనుల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా వెచ్చించలేని స్థితికి జీహెచ్ ఏం సి , వాటర్ వర్క్స్ విభాగాలు చేరాయని అన్నారు. గత ప్రభుత్వంలో వేలకోట్ల రూపాయలతో కూకట్పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు.. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళదామని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా మళ్ళీ తిరిగి బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందటం ఖాయమన్నారు. అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనతో ప్రజలు ఇప్పటికే విసిగెత్తిపోయారని తెలిపారు.. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ రాజేష్ , సాయిబాబు , నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లు ప్రధానిగా మోదీ చేసిందేంటి?

(మొదటి పేజీ తరువాయి)..

గతంలో ఉత్తర భారతదేశం నుంచి ప్రధాని అయితే, దక్షిణ భారతం నుంచి రాష్ట్రపతిని చేసే సంప్రదాయాన్ని కాంగ్రెస్ పాటించిందనీ, ప్రధాని మోదీ ఈ సంప్రదాయాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో దక్షిణాది నుంచి పెద్ద ఎత్తున పన్నులు తీసుకుంటున్నారనీ, కానీ తిరిగి ఇస్తున్నది చాలా స్వల్పమని చెప్పారు. కేంద్రానికి దక్షిణాది రాష్ట్రాల నుంచి ఒక రూపాయి పంపిస్తే, కేవలం 40 పైసలు మాత్రమే తిరిగి వెనక్కి వస్తున్నాయన్నారు. ఉత్తరప్రదేశ్ నుంచి పన్నుల ద్వారా కేంద్రానికి రూపాయి వెళ్తే ఏడు రూపాయలు, బీహార్‌కు రూ.6 వెనక్కి వస్తున్నాయని ఉదహరించారు. హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈసా, మూసా నదులు కలిసే చోట బాపూ ఘాట్ ఉన్నదనీ, గుజరాత్‌లోని సర్దార్ వల్లభారు పటేల్ విగ్రహంలా బాపూఘాట్‌లో గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీఆర్ఎస్, బీజేపీ వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మించుకున్నారనీ, తాము మూసీ పునరుజ్జీవం చేస్తామంటే ఎందుకు అడ్డుపడుతున్నారని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రాడార్, ఇరిగేషన్ ప్రాజెక్టులతో తెలంగాణ పురోగతి సాధించి గుజరాత్‌కు పోటీ ఇస్తుందనే భయం బీజేపీకి ఉందనీ, దానికి బీఆర్ఎస్ వత్తాసు పలుకుతున్నదని అన్నారు. పదేండ్లు ప్రభుత్వాన్ని నడిపిన మాజీ సీఎం కేసీఆర్ పదిసార్లు కూడా సెక్రెటేరియట్‌కు రాలేదనీ, ప్రతిపక్ష హౌదా ఇస్తే పది నిమిషాలు అసెంబ్లీలో కూర్చుని వెళ్లిపోయారని విమర్శించారు. ఆయనకు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదన్నారు. ఆయనకు ప్రజలు ఇచ్చిన తీర్పు నచ్చకుంటే ఇంట్లో కూర్చోవాలనీ, ప్రభుత్వాన్ని పనిచేయనివ్వాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం చెందిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రజల ఆలోచనలు పట్టించుకోకుంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హౌదా కూడా దక్కదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సర్కార్‌ను పడగొట్టాలని అనుకుంటే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే స్వయంగా తనకు మద్దతుగా నిలిచారని చెప్పారు.

# ఒకే పోలీస్ విధానం కావాలి

(మొదటి పేజీ తరువాయి)..

సచివాలయం ముట్టడి ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. తెలుగు తల్లి ఫ్లైఓవర్ కింద నుంచి అమరవీరుల స్మారక కేంద్రం పక్క నుంచి కానిస్టేబుళ్ల భార్యలు సచివాలయం ముట్టడి కోసం పరిగెత్తుకుంటూ వచ్చారు. దీంతో ఆశ్చర్యపోవడం పోలీసుల వంతైంది. కాగా వచ్చిరాగానే వారందరిని పోలీసులు అరెస్ట్ చేయడం ప్రారంభించారు. దీంతో సచివాలయం ప్రధాన రహదారిలో కొంతసేపు ట్రాఫిక్ స్తంభించింది. టీజీఎస్పీ హఠావో, ఏక్ పోలీస్ బనావో అంటూ ఆందోళనకు దిగిన కానిస్టేబుళ్ల భార్యల డిమాండ్‌కు తలొగ్గిన పోలీస్ శాఖ, యుద్ధప్రాతిపదికన పరిశీలించి పాత విధానాన్నే కొనసాగిస్తామని ప్రకటించడం గమనార్హం. ఒకే దగ్గర డ్యూటీ చేసేలా చర్యలు తీసుకోవాలనీ, ఇక్కడ అక్కడ అంటూ వేధిస్తున్నారని ఈసందర్భంగా వారు డిమాండ్ చేశారు. తమిళనాడు, కర్నాటక రాష్ట్రంలో ఉన్న విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయా ప్రాంతాల్లో గత రెండు రోజులుగా వీరు ఆందోళన చేపడుతుండటం, శుక్రవారం విషయం తెలిసిందే. ఎన్టీఆర్ స్టేడియం దగ్గర ఈ ఆందోళన చేపట్టారు. ముట్టడి నేపథ్యంలో సచివాలయ ప్రాంగణంలో ఉద్రిక్తత నెలకొంది. ఆందోళన చేస్తున్న వారిని అదుపులోకి తీసుకోవడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. వచ్చింది మహిళలు, పిల్లలు కావడం , అందునా తమ పోలీసుల కుటుంబాలే కావడంతో ఇబ్బందులు తప్పలేదు. వారందరిని బందోబస్తులో ఉన్న పోలీసులు అక్కడి నుంచి తరలించారు. తమ భర్తలతో పోలీసు విధులు కాకుండా కూలి పనులు చేయిస్తున్నారని కుటుంబసభ్యులు ఆరోపించడం గమనార్హం. పోలీసు విధులకు, వాళ్లు చేస్తున్న పనికి సంబంధం లేదనీ, పండుగలకు కూడా ఇంటికి రాకుండా



చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సెలవులు రద్దుచేస్తూ గతంలో జారీ చేసిన ఆదేశాలను పోలీస్ శాఖ తాత్కాలికంగా నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని పేర్కొంది. ఈ అంశంపై కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులతో చర్చించాలని నిర్ణయించింది.

## మూసీలో ఉండడానికి నేను రెడీ

(మొదటి పేజీ తరువాయి)..

ఒకసారి అంటారు, పునరుజ్జీవనం అని మరోసారి అంటారని, అదేంటో ఆయనకే క్లారిటీ లేదని చురకలు వేశారు. తమకు కేసులు, లాఠీలు కొత్త కాదు, ఎన్ని జైళ్లు కట్టుకుంటావో కట్టుకో, మేము కొట్లాడేందుకు సిద్ధమని ముఖ్యమంత్రిపై బండి సంజయ్ ధ్వజమెత్తారు.

లంకె బిందలు మూసీలో ఉన్నాయా.? : లంకె బిందెలు ఖాళీగా ఉన్నాయని చెప్పావు కదా ఆ లంకె బిందెలు మూసీలో ఉన్నాయా? అంటూ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బిజెపి మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే ఆ ఇండ్లకు అనుమతి ఇచ్చారని, ఇప్పుడు ఎలా అక్రమమయ్యాయో రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ సర్కార్‌కు పేదల భూములే కనిపిస్తున్నాయా? ఎంఐఎం నేతలవి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పేదల నివాసాలు కూల్చి ఎంఐఎం నేతలవి ఎందుకు కూల్చడం లేదని నిలదీశారు.

## మంత్రి సురేఖపై కోర్టు సీరియస్

ఓ కేసులో మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై కోర్టు ఇంత ఆగ్రహం వ్యక్తం చేయటం ఇదే తొలిసారి.

కోర్టు ఆదేశాలను కొండా సురేఖ పాటించాలి : బిఆర్ఎస్ లీగల్ సెల్

కోర్టు ఆదేశాలను మంత్రి కొండా సురేఖ పాటించాలని బిఆర్ఎస్ లీగల్ సెల్ సభ్యులు లలితా రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ లీగల్ సెల్ సభ్యులు వేణు గోపాల్ రావు,జక్కుల లక్ష్మణ్,ప్రవీణ్,కావ్యశ్రీ భాస్కర్,కార్తీక్‌లతో ఆమె మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పైన మంత్రి కొండా సురేఖ అక్టోబర్ 2న అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఆమె మంత్రి స్థాయిలో ఉండి వేరే మహిళలపై కామెంట్స్ చేశారని, మంత్రి చేసిన వ్యాఖ్యలపై కెటిఆర్ ఆమెపై రూ. 100 కోట్ల పరువునష్టం దావా వేశారని చెప్పారు.